ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH

Gram: "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—71...

Regd. No. H/SD-6 ఉదయం •

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	5–40	6–00	6–60
మూడు నెలలకు	16–20	18–00	19–80
అర్ధ సంవత్సరానికి	32–40	36–00	39–60
సంవత్సరానికి	64–80	72–00	79–20

వివరాలకు— సర్క్యులేషన్ మేనేజర్ "ఆంధ్రభూమి"
36, సరోజినీదేవిరోడ్, సికింద్రాబాద్–3 (ఆం. ప్ర.)

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి

క్యాలమ్ 249 సెం. మీ. వరకు	సెం. మీ.	16 4.40
కంట్రాక్టు 250 సెం. మీ.	12 నెలలకు	3.30
కంపెనీ డైరక్టర్లు, కోర్టు నోటీసులు		5.50
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం. మీ.		4.40
ప్యానల్స్, క్యాలమ్		22.00
కంట్రాక్టు 120 ప్యానల్స్ 12 నెలలకు		27.50

(సర్చార్జి 20% అదనం)
వివరాలకు. అగ్రస్టర్ డైరక్టమెంట్ మేనేజర్

113249

సంపుటి : 14 నుంచిక 334 • సికిందరాబాద్ 10—9—1974 మంగళవారం • 4 పేజీలు : 18 పైసలు

దిగుమతి లైసెన్సుల వ్యవహారంపై సి. బి. ఐ ద్వారా సమగ్ర విచారణ

వేతనాల స్తంభన ఆర్డినెన్స్‌పై విమర్శ

(ఆంధ్రభూమి విలేకరి)

హైదరాబాద్, సెప్టెంబర్ 9

వేతనాల స్తంభనద్వారా ప్రభుత్వోద్యోగుల్ని అణిచివేయాలని ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్ అభివృద్ధి నిరోధకమని, కార్మికవర్గాలకు ఆర్థికాభివృద్ధికి వలి అందకూడదని ఉద్యోగులపై దాడి చేయడమేనని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి శ్రీ డి పి చట్టోపాధ్యాయ నేడు ప్రతిపక్షాల తీర్మానంపై చర్చలో జోక్యం చేసుకొని ప్రకటించారు.

నిరుద్యోగ సమస్యా పరిష్కారానికి ఇతోధికంగా ఉపాధికల్పనకై పరిశ్రమను ఎక్కువ లాభసరిసమకూర్చుతుందని ప్రసంగిస్తున్న వేతనాలు కనిష్ఠస్థాయికు తగ్గిపోకుండా ఉన్నప్పుడు వీటిని స్థంభింపజేయడం ఉద్యోగులు లేదా పారిశ్రామిక శ్రామికులకు గురిచేయడమేఅవుతుందని ఆయన అభిప్రాయపడినారు.

జాతీయ ఆదాయంలో వేతనాలు పరిధిలోపల ఒకవైపు హద్దుమేరకు ఆదుపులోనున్నవి. వేతనాలు పెరగడం ఉద్యోగులు లేదా పారిశ్రామిక శ్రామికులకు గురిచేయడమేఅవుతుందని ఆయన అభిప్రాయపడినారు.

కేంద్ర వాణిజ్య మంత్రి చటోపాధ్యాయ హామీ : పార్లమెంటరీ విచారణకై ప్రతిపక్ష అభ్యర్థన త్రోసివేత

న్యూఢిల్లీ సెప్టెంబర్ 9 (పి టి ఐ (హిం స)

దిగుమతి లైసెన్సు వ్యవహారంపై సి బి ఐ విచారణలో అన్ని అంశాలూ సాకల్యంగా పరిశీలనకు రాగలవని విచారణ అన్ని విధాలా సమగ్రమైనదిగా ఉండగలదని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి శ్రీ డి పి చటోపాధ్యాయ నేడు ప్రతిపక్షాల తీర్మానంపై చర్చలో జోక్యం చేసుకొని ప్రకటించారు.

దిగుమతి లైసెన్సుల వ్యవహారంపై పార్లమెంటరీ కమిటీ ద్వారా విచారణ జరిపించాలని కోరుతూ ఆనరుమ సభ్యులు శ్రీ అటల్‌బిహారీ వాజపేయి, సి. పి ఐ (ఎం) సభ్యులు శ్రీ జ్యోతిర్మయి బాసు పతిపాదించిన తీర్మానాన్ని లోక్‌సభ నేడు తోసిపుచ్చినది. తీర్మానానికి అనుకూలంగా 84 వోట్లు రాగా వ్యతిరేకంగా 179 వోట్లు వచ్చాయి శ్రీచటోపాధ్యాయ మాట్లాడుతూ 21 మంది కాంగ్రెస్ సభ్యులలో కేవలం ఒకే సభ్యుడు శ్రీ తులే మోహన్‌రామ్ మాత్రమే కొన్ని ప్రశ్నలకు లైసెన్సుల మంజూరు చేయాలని కోరుతూ ప్రభుత్వానికి సమర్పించిన అభ్యర్థనపై తాను సంతకం చేసినట్లు అంగీకరించారని అయన పత్రికాప్రతినిధి అడిగి తెలిసినట్లు సి బి ఐ. విచారణకు అంటి తీసుకున్నదని అన్నారు.

యానాం, మాహే దిగుమతిదారులు ప్రత్యేక లైసెన్సులకోసం గత పిటిషను కూడా దాఖలు చేశారని పిటిషను ఇంకా సభ్యుల అభ్యర్థనలపై ప్రభుత్వం నిర్ణయాలు చేయడం. సాధ్యంకాదని పిటిషన ఉపసంహరణ అనంతరం మంత్రిత్వశాఖ లైసెన్సుల నిరాకరణ న్యాయబద్ధమైనదా కాదా అనే విషయం పునఃపరిశీలన జరిపినదని ఆతరువాత యానాం మాహే దిగుమతి దారులకు కొంత అన్యాయంజరిగినదని ప్రభుత్వం గుర్తించినదని అయన అన్నారు.

దేశీయాంగాలకు మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ మాట్లాడుతూ పార్లమెంటరీ కమిటి ద్వారానే గమనిక విచారణ జరిపించేమనం తీసికొనడం వరకూ పార్లమెంటు వలసిన పరిణామ మేర్పడజాలదన్నారు.

యానాం దిగుమతి దారులు కోటి రూపాయల నష్టం కలిగించిన కుట్ర, మోసం వగైరా ఆరోపణలపై సి. బి ఐ విచారణ అనంతరం లోక్‌సభయే అనంతర చర్య నిర్ణయించగలదని అయన అన్నారు.

చర్చను ఉపసంహరిస్తూ శ్రీ అటల్ బిహారీ వాజపేయి మీద మజారిటీ ద్వారా పార్లమెంటరీ విచారణను తోసివేయవచ్చు కాని ప్రశ్నల్ని మాత్రం మేమే పరిశీలిస్తామని అన్నారు.

పార్లమెంటరీ విచారణ నిష్పాక్షికంగా ఉండదని కాంగ్రెసువారంటే సి బి ఐ విచారణ నిష్పాక్షికంగా ఉండజాలదని ప్రతిపక్షాలవారన్నారు. మంత్రుల లోకాన్ని గురించి చర్చాపూర్వకే అధికారం సి బి ఐకి లేదని వారన్నారు.

అభ్యర్థనపై సంతకంచేసినపార్లమెంటు సభ్యులను విచారించడానికి స్పీకర్ అనుమతి పొందనట్లు దేశీయాంగశాఖ మంత్రి శ్రీ దినేశ్ అన్నప్పుడు స్పీకర్ అదినిజం కాదనడం శ్రీ మధుదండవతే సభ్యుల తీర్మానం పెడతానని అరిగింది

సి బి ఐ 21 మందిని విచారిస్తే తనకు అభ్యంతరంలేదని స్పీకర్ అన్నారు

హిందూస్థాన్ సమాచార్ వారా సంస్థ ఇ. ఆ ఇలా తెలుపుతున్నది.

దిగుమతి లైసెన్సుల వ్యవహారంపై పార్లమెంటు సభ్యులతో కూడిన ఒక్క కమిటీ ద్వారా విచారణ జరిపించాలని కోరుతూ ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు శ్రీ కె కామరాజ్, మాజీముఖ్యమంత్రి శ్రీ ఎం భక్తవత్సలం సోయాదిలాంటి ప్రతినిధులుకూడా ఉన్నారు

విమానాశ్రయ భవనం బాల్కనీలో కక్కురపోయిన ఇందిరాగాంధీతో శ్రీమతి ఇందిరాగాంధీకి స్వాగతం చెప్పడానికి విమానాశ్రయానికి వచ్చిన జనంలో కేంద్ర మంత్రి శ్రీ కె సుబ్రహ్మణ్యం, పతిపక్ష కాంగ్రెస్ నాయకుడు శ్రీ కె కామరాజ్, మాజీముఖ్యమంత్రి శ్రీ ఎం భక్తవత్సలం సోయాదిలాంటి ప్రతినిధులుకూడా ఉన్నారు

విమానాశ్రయ భవనం బాల్కనీలో కక్కురపోయిన జనం హర్షధ్వానాలతో శ్రీమతి ఇందిరాగాంధీకి స్వాగతంచెప్పారు

ఆ. రగాల పూర్వయిన తర్వాత శ్రీమతి ఇందిరాగాంధీ జనవరిలో పదవి బాధ్యతలు చేపట్టినప్పుడు ఇచ్చిన దీరుకు అయిన దీరారు నగరంలో పదవి పాల్గొనే కార్యక్రమాలలో ఇదే మొదటిది

విమానాశ్రయంనుండి పదవి కారు వెళ్ళిన దారిపొడవునా స్వాగత మూరకంగా ఆర్చులు నిర్మించారు. రోడ్డుకు ఇరువైపులా జనం నిలుచున్న జనం పదవికి హర్షధ్వానాలతో స్వాగతం చెప్పారు.

కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రధాని హితవు

మద్రాస్, సెప్టెంబర్ 9 (పి టి ఐ)

ఇతర పార్టీలతో "పొత్తు, లేక అవగాహన" ఉదుర్చుకోవడం విషయంలో కాంగ్రెస్ కార్యకర్తలలో కలవరం ఎందుకో తనకు అర్థంకావడంలేదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడ అన్నారు

దేశంలోదారి ద్వారాన్ని నిర్మూలించి, పోలీసు పరిపాలనను నిర్మూలించడంలో కాంగ్రెస్ పురోగమిస్తున్నదని ఆమె అన్నారు. ఏ పార్టీ సహకరించినా లేకపోయినా పరి పార్టీ కార్యకర్తలు యీకృషి కొనసాగించుతుంటూ పురోగమించాలని ఆమె హితవు చెప్పారు.

మద్రాసులో ఘన స్వాగతం

మద్రాసు సెప్టెంబర్ 9 (పి టి ఐ)

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ రేపటి విమానంలో నేటిమధ్యాహ్నం ఇక్కడకు వచ్చినప్పుడు ఆమెకు ఘనస్వాగతం చెప్పారు ఆమె మద్రాసులో రెండురోజులు ఉంటారు

తమిళనాడు గవర్నర్ శ్రీ కె. కె షా ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి, ఇతర మంత్రులు విమానాశ్రయంలో ప్రధానికి స్వాగతం చెప్పారు. శ్రీమతి ఇందిరా గాంధీకి స్వాగతం చెప్పడానికి విమానాశ్రయానికి వచ్చిన జనంలో కేంద్ర మంత్రి శ్రీ కె సుబ్రహ్మణ్యం, పతిపక్ష కాంగ్రెస్ నాయకుడు శ్రీ కె కామరాజ్, మాజీముఖ్యమంత్రి శ్రీ ఎం భక్తవత్సలం సోయాదిలాంటి ప్రతినిధులుకూడా ఉన్నారు

కాంగ్రెస్ సభ్యుని తీవ్రవిమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9 (పి టి ఐ)

ఉత్తర ప్రదేశ్‌లోని వారీపూర్ తదితర పాతినిధ్యంవహించే స్వామి బిహ్మానంద్ కాంగ్రెస్ నేడు లోక్‌సభలో ఆదిత్యారపక్షంపై తీవ్రవిమర్శలుచేసి సభలో సంచలనాన్ని కల్గించారు

దేశాన్ని సమర్థంగా పాలించడంలో ఇందిరాగాంధీ ప్రధాని కాదు. ఆమె ఒక మాస్టర్ పిడిలిస్టు కాంగ్రెస్ నాయకులలో అనేకులు అదేవిధంగా కొనసాగితే తాము గూడా గాంధీజీవలె సుదీర్ఘమైన ఉద్యమాన్ని పారంభించవలసి వస్తుందని అయన హెచ్చరించారు రైల్వేఅనుబంధ పద్దులపై జరిగిన చర్చలో పాల్గొంటూ స్వామి బ్రహ్మానంద్ పై విధంగా విమర్శించారు రైల్వేలకు పెంచిన రేట్లు సామాన్య ప్రజలపై భారాన్ని పెంచుతాయి కనుక వాటిని తగ్గించకపోతే మంత్రి ఎల్. ఎన్ మిశ్రా రాజీనామా చేయాలని కోరారు

ఉక్కుసంస్థ పనిచేస్తున్న తీరుపై రాజ్యసభలో పలువురి విమర్శలు

న్యూఢిల్లీ సెప్టెంబర్ 9 (పి టి ఐ)

ఉక్కు పరిశ్రమలకు కేంద్రమంత్రి శ్రీ సి సుబ్రమణ్యం సమాధానమిస్తూ ఉక్కుసంస్థ అధ్యక్షుడు శ్రీ ఎ బి పాండే ఉక్కుకర్మాగారాలను నిర్వహించడంలో విఫలమైనారని ఆరోపించారు

ఉక్కుసంస్థ అధ్యక్షులు శ్రీ వాడూడ్ జాన్ "మోరల్" పద్ధతిలో పనిచేస్తున్నారని శ్రీకృష్ణకాంత్ ఎమ్మెల్యే అన్నారు టాటా కంపెనీకు చెందిన మానేలూ, అలంకరణ రామగిరి ఉక్కుకాలు సరిపోయే మేనేజర్లు ఉక్కుసంస్థలో ఎలా పనిచేయగలరు ఎప్పటికీ ఉక్కుసంస్థను ఎలా అప్పగించాలని అయన ప్రశ్నించారు.

టాటాకంపెనీకు పనిచేసి ఇప్పుడు పనుత్వరగలంలో చేరిన శ్రీ బిలిమోరా, శ్రీ వాడూడ్ జాన్ బద్ధిపూర్వకంగా, దేశానికి నష్టం కల్గించారని ఆరోపించారు

ఉక్కుకర్మాగారాలు నిర్వహించడంలో వ్యవహరించిన మార్గాలను సభ్యులు శ్రీ పిలిమోరా, శ్రీ వాడూడ్ జాన్ పరిశీలించాలని కోరారు

ఉక్కు కేంద్రసంస్థ అధిపత్యంనుండి ఉక్కుకర్మాగారాలను నిర్వహించాలని సభ్యులు కోరారు.

ఉక్కుసంస్థ అధ్యక్షులు శ్రీ వాడూడ్ జాన్ "మోరల్" పద్ధతిలో పనిచేస్తున్నారని శ్రీకృష్ణకాంత్ ఎమ్మెల్యే టాటా కంపెనీకు చెందిన మానేలూ, అలంకరణ రామగిరి ఉక్కుకాలు సరిపోయే మేనేజర్లు ఉక్కుసంస్థలో ఎలా పనిచేయగలరు ఎప్పటికీ ఉక్కుసంస్థను ఎలా అప్పగించాలని అయన ప్రశ్నించారు.

టాటాకంపెనీకు పనిచేసి ఇప్పుడు పనుత్వరగలంలో చేరిన శ్రీ బిలిమోరా, శ్రీ వాడూడ్ జాన్ బద్ధిపూర్వకంగా, దేశానికి నష్టం కల్గించారని మార్క్సిస్టు సభ్యుడు శ్రీ పిరిరిమోహన్ ఆరోపించారు

పంచాంగం

మంగళవారం—సెప్టెంబర్ 10

స్వస్తిశ్రీ చాంద్రమాన ఆనందనామ సంవత్సర అధికభాద్రపద కృష్ణ నవమి రాత్రి గం. 3-08 నిండి వరకు తదు పరి దశమి మృగశిర పాయం త్రం గం 5.27 నిండి వరకు తర్వాత అర్ధరాత్రి వర్జ్యం రాత్రి గం1-38 నిండుండి గం. 2-54 నిండి వరకు

దినమంతయూ సర్వ సాధారణముగా ఉండుట.

ఉదయము క్రీడారంగ సంబంధ విషయములకూ గృహనవనతి యందు మార్పులకూ అనుకూలము

మధ్యాహ్న పాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ వ్యాపారంగ సరకులకూ అనుకూలము

వ్యాపార రంగము- పండి బంగారముం యథాతథముగా నుండును. మానేలు మానిగింజలు, పత్తి, నవధాన్యాల స్థాకులు, కిర్ల రర తగ్గును.

ఆంధ్రభూమి

మంగళవారం, సెప్టెంబర్ 10

ముదురుతున్న సమస్య

దేశంఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితులు ఎలాంటి వైనప్పటికి, నిరాశా నిస్పృహలవాతావరణం మంచిదికాదు.- నిరాశ, నిస్పృహలు మంచిచేయలేకపోగా దేశానికి హాని కలిగిస్తాయి:- పాలక వర్గానికి కూడా ఇలాంటిఅభిప్రాయమే ఉంటే అందుకెవరికి అభ్యంతరం ఉండదు:- ఐతే, అసమర్థతనూ,లక్ష్యవిధానాలనూ కప్పిపుచ్చుకోవడానికి లేనిపోని ఆశలు కల్పించి దేశాన్ని పెద త్రోవ పట్టించడానికి ప్రయత్నిస్తే మాత్రం నిరాశానిస్పృహలకంటె దేశానికి ఇంకా ఎక్కువ హాని కలుగుతుంది:- పశ్చిమబెంగాల్‌లో చాలా చోట్ల ఆకలి చావులు ప్రారంభమైనట్టు వార్తలు వినపడుతున్నాయి:- అక్కడ వర్షాలు లేవు:- కరవు తీవ్రమౌతున్నది:- ఒక వార్తాసంస్థ విలేకరి కథనం ప్రకారం. ముఖ్యంగా పురులియాజిల్లానుండి వందలాది మంది అన్నార్తులు ఆకలిబాధ భరించలేక, ఇక్కు వాకిళ్ళు వదలుకొని, పట్టెడు మెతుకులకోసం సుదూర ప్రాంతాలకు వెళ్ళిపోతున్నారు:- 80లక్షల మంది ప్రాణాలను బలితీసుకొన్న 1948 బెంగాల్ క్షామాన్ని జ్ఞప్తికి తెచ్చే పరిస్థితులు చాలాచోట్ల ఏర్పడుతున్నాయి:- అనూహ్య కారణాలవల్ల ఒక్క బెంగాల్‌లో మాత్రమేఏర్పడినపరిస్థితికాదిది:- పాలకవర్గం తేలికగా త్రోసివేయవలసిన వ్యవహారంకాదు:- బీహార్, పశ్చిమబెంగాల్,ఒరిస్సా మొదలైన తూర్పుమండల ప్రాంతాలన్నీ తీవ్రమైనకరువుకు గురిఅవుతున్నాయి:- లక్షలాది మంది ప్రజలు ఇప్పటికి ఆకలి బాధలు అనుభవిస్తున్నారు:- అనావృష్టి ఇలాగే కొనసాగితే మరెందరో ప్రజలు ఇదేదుస్థితిని రేపోమాపో ఎదుర్కొంటారు:- వరుణదేవుడికి దయ తప్పింది:- దీనికి తోడు ఆహార ధాన్యాల పంపిణీ యంత్రాంగం చతికిలపడింది:- కొన్నిచోట్ల అతివృష్టి మరికొన్నిచోట్ల అనావృష్టి:- కొన్నిచోట్ల వరదలు భీభత్సం సృష్టిస్తే, గుజరాత్ బీహార్, ఆంధ్రప్రదేశ్‌లాంటి రాష్ట్రాలలో కొన్నిచోట్ల నీరులేక అల్లాడుతున్నారు.

కేంద్రప్రభుత్వం పరిస్థితుల తీవ్రతనుగుర్తించడంవాముంచుకు వచ్చే విపత్తును ఊహించిందా? అలాంటి సూచనలేవీఇంతవరకు కనిపించలేదు:- ముఖ్యమంత్రులందరినీ, త్వరలో ఢిల్లీకిరమ్మని పిలుపు పంపించారు:- వారేమి మాట్లాడతారో,ఏమిఆలోచిస్తారో, ఏమి నిర్ణయాలు తీసుకొంటారో తెలియదు:- వానలు లేకగానీ, వరదలవల్లగానీ మొతంమీద ఈ యేడాది కూడా పంటలు నష్టమౌతున్నాయి:- పాలక వర్గానికి ఇది తెలియనిదికాదు:- ఐతే ఖరీఫ్‌పంట కాలంలోపంటల పరిస్థితి ఎలా ఉంటుందో వారు మాట్లాడరు:- మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంగారుగాని అంతకు ఒక మెట్టుక్రింద ఉండే శ్రీ ఎ పి షిండేగారుగాని ఆహార ధాన్యాల ఉత్పత్తి అంచనాలు చెప్పరు:- కనీసం ఊహించనైనా ఊహించరు:- పరిస్థితి వారికి తెలియక కాదు:- పుష్కలంగా రాసులకు రాసులు ధాన్యం పండుతుందనే ఆశలు వారికిలేవు:- నిజానికి మన దేశ రాజకీయాల పద్ధతే అది:- పరిపాలనా పద్ధతికూడా అంతే:- గుట్టుగా వ్యవహారం సాగుతూ ఉండాలనుకొంటారు:- అవి ప్రజలకుతెలియనివికాదు:- యదార్థ పరిస్థితులు ఒకవిధంగా ఉంటే, అధికార రథం నడిపే వారు మరొక విధంగా మాట్లాడతారు - ఆహారమంత్రిత్వశాఖను నిర్వహిస్తున్నాడు బాహాటంగా అంతా సవ్యంగా ఉందని బుకాయిస్తున్నారు:- మనలోమాటగా క్రిందటి యేడాదికంటే కూడా ఉత్పత్తి అధ్వాన్నంగా ఉంటుందనిఒప్పుకొంటున్నారు:- క్రిందటి యేడాది పండినట్టు ఆహార ధాన్యాలు 6 కోట్ల 70 లక్షల టన్నులు కూడా ఉండకపోవచ్చునని సంగతి సందర్భాలుతెలిసిన వాళ్ళు ఉన్నమాటచెపుతున్నారు:- 70లక్షల టన్నులదాకా ఉత్పత్తి తగ్గవచ్చు:- ఢిల్లీపెద్దలుమాత్రం అహోద ధాన్యాల పంపిణీని 68 లక్షల టన్నుల నుండి కోటి పది లక్షల టన్నులకు పెంచుతామని చెపుతున్నారు:- అదెలా సాధ్యమన్నప్రశ్న వేసుకోనక్కరలేదు:- ధాన్యంధిగుమతిచేసుకొందేసరి:- చిక్కు ఉండదు:- క్రిందటి సంవత్సరం ధాన్యం సేకరణ 40 లక్షల టన్నులదాకా చేరుకొన్నది:- ఇందులో కొంత ధాన్యాన్ని క్రిందటేడాదే పంపిణీ చేసాడు:- కొంత ఈ యేడాది పంచిపెట్టడానికి సిద్ధంగా ఉందారు:- మరికొంతధాన్యాన్ని ఈ సంవత్సరం సేకరిస్తామంటున్నారు:- ఒకవంకతీవ్రఅనావృష్టి, మరొకవంక వరదల భీభత్సం:- ఇవిగాక, గ్రామసీమల పెత్తందార్ల ఒత్తిడులు:- అధికార యంత్రాంగంలో పేరుకుపోయిన అవినీతి, అసమర్థత:- ఇన్ని అవరోధాలు అధిగమించి సేకరించే ధాన్యం ఎంత? ఒకవేళ పాలకవర్గంవారి లక్ష్యం నెరవేరి కోటి పది లక్షల టన్నుల ధాన్యాన్ని పంపిణీ చేస్తేప్రభుత్వ గిడ్డంగులలో గింజమిగలదు:- ఆహారధాన్యాల గుప్త నిల్వలు ఈలెక్కలలోకిరాలేదు:- అక్రమ ధాన్యంనిల్వలు ఎన్నిఉన్నాయో రాష్ట్ర ప్రభుత్వాలకుతెలియదు:- తెలిసినా వాటినిముట్టుకోవడానికి పరిస్థితులు అనుకూలించవు:- పామరి జనాన్ని మభ్యపెట్టడానికి అక్కడక్కడ దాడులు చేస్తారు:- ఇక్కడ ప్రాణాలవాళ్ళు పట్టుబడతారు:- పెద్దమనుషుల నిల్వలు చెక్కుచెదరకుండా ఉంటాయి:- మరి మార్గాంతర మేమిటి?

ఆహార మంత్రిత్వశాఖ వారు అసలు విషయాలు బైటపెట్టరు:- వరదలవల్ల ఎంత నష్టమైనదో చెప్పరు:- అనావృష్టి కారణంగా పంటల దిగుబడి ఎంత తగ్గుతుందో మాట్లాడరు:- ఆదిలో గుట్టు బైటపెడితే ప్రజలు కలవరపడి పోతారని ఒక పోరపాటు అభిప్రాయం పాలక వర్గంలో బలంగా నాటుకుపోయింది:- దీనివల్ల ఎవరికి నష్టం? అక్రమ నిల్వదారులూ, అక్రమ ఆర్జనా పరులూ, చీకటి వ్యాపారస్తులూ ప్రభుత్వ లెక్కల కోసం ఎదురుచూడరు:- వాళ్ళ లెక్కలు వాళ్ళకు తెలుసు - సమయంచూసి ఎలా డబ్బు చేసుకోవాలో వాళ్లకు పూర్తిగా తెలుసు:- ప్రజల దీనావస్థతో వాళ్లకు నిమిత్తంలేదు:- కూటికి లేక జనం ఆకలికి మాడుతుంటే వాళ్లు చలించరు:- పశ్చిమ బెంగాల్‌లో ఆకలి బక్కప్రాణాల్ని కబళిస్తుంటే చీకటి బజారులో కావలసినన్ని బియ్యం దొరుకుతున్నాయి:-

ఇక ఒకేఒక ప్రత్యామ్నాయ పరిష్కార మార్గం ఉంది- అది విదేశాలనుండి ముష్టెత్తడం:- విదేశాలు ఆహార ధాన్యాలను ఇవ్వడం. ఇవ్వకపోవడం అంతర్జాతీయ రాజకీయ పరిస్థితులను బట్టి జరుగుతూ ఉంటుంది:- ఒకప్పుడు దారాళంగా ధాన్యం పంపిన అమెరికా ఇవాళ మన కంటె ముందు ఈజిప్టు దేశానికి వంపాలనుకోవచ్చు:- పశ్చిమ ఆసియా రాజకీయాల ప్రభావమది:- డబ్బు ఇచ్చి కొనాలనుకొంటే అది కూడా ఏ సోవియట్ యూనియన్‌నుండో ముష్టెత్తవలసి వస్తుంది:- 27 సంవత్సరాల స్వాతంత్ర్యం తర్వాతకూడా మనదేశం తిండికోసం పరాయి దేశాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడవలసి వస్తున్నది:- ఇందుకేనా మనం రాజకీయ స్వాతంత్ర్యాన్ని సంపాదించుకొన్నది? పాలకవర్గం ఎప్పటికి కళ్ళు తెరుస్తుంది? విముక్తి ఎప్పటికి?

జైళ్లలో ఖైదీల జీవన పరిస్థితుల మెరుగుదలకు సంస్కరణల ఆవశ్యకత

విశాఖ నక్సలైట్ల పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీర్పులో వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9 (ప్రతినిధి)

జైళ్లలో ఖైదీల జీవన పరిస్థితులను గురించి పసాయిగా జైళ్లలోని పరిస్థితుల న్యాయమైనవిగానూ మానవతాదృష్టితో నిరయించినవిగానూ ఉండేటు తగు సంస్కరణలు చేయడం మన రాజ్యాంగ రీత్యా అత్యంత ప్రాముఖ్యాన్ని పొందవలసి యున్నదని సుప్రీంకోర్టు నేడు సూచించింది

నిజాంపట్టణం సెంట్రల్ జైలులోని ముగ్గురు నక్సలైట్ ఖైదీలు పెట్టుకున్న పిటిషనపై సుప్రీంకోర్టు తీర్పులో పైన పై సూచన చేసింది.

పిటిషనర్లయిన డాక్టర్ తువన్ మోహన్ పట్నాయక్, వాగతూపల్ పట్నాయక్ పి హెచ్నేనార్ కోరి సి కొన్ని సౌకర్యాలు మంజూరుచేసినప్పటికీ సూ ముగురు అర్జీలపక్షాన ఇచ్చిన వి. వి. చంద్రచూడ్ పిటిషనను పేర్కొన్న వక్రాలు తారి పాదమిక వాక్కులకు భంగం కలిగిస్తున్నట్టు కానబడడంలేదని తన తీర్పులో తెలియజేశారు. అయితే ఖైదీకు పాదమిక వాక్కులనేవి ఉండవని కూడా దీని అర్థం కాదని ఆయన అన్నారు.

నక్సలైట్ ఖైదీలను అటవీని రోగుల వలె చేరుగా ఉంచుతున్నారనీ, పాసిస్టు నియంతలు తమ వ్యతిరేకులను నిర్బంధ కేంద్రాలలోఉంచి నానావిధాలా హింసించినట్టుగా నక్సలైట్ ఖైదీలపట్ల జైలు అధికారులు అమానుషంగా ప్రవర్తిస్తున్నారని పిటిషనరు చేసిన ఆరోపణలు సత్యమైనవి కావని సుప్రీంకోర్టు కొట్టివేసింది.

ఈ విషయమై జడ్జీలిద్దరూ తర్జుమా చేయడానికి రాజ్యాంగరీత్యా ప్రభుత్వానికి అధికారం ఉన్నప్పటికి ప్రభుత్వ వ్యతిరేకుల రాజకీయ విశ్వాసాలను అణచి వేయడానికి ప్రభుత్వం ఇష్టమొచ్చినరీతిలోఅణచివేత చర్యలకు పాల్పడడానికి వీలులేదనీ చట్టబద్ధమైన విధానరీత్యా తప్ప మరొక రీతిగా ఒకవ్యక్తి లేక ఖైదీ జీవనానికి, వ్యక్తి స్వాతంత్ర్యానికి భంగం కలిగించడానికి వీలులేదని పేర్కొన్నారు.

పిటిషనర్ల ఆరోపణలు సత్యమైనవని కోర్టు ఒకవేపున సమ్మతించకున్నా మరో వేపున మూడవ ముద్దాయి నిజాంపట్టణం సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ జైలులో ఖైదీలకు వివిధ సౌకర్యాలు ఎర్పాటు చేశామని తెలియజేయడంలోకూడా ఏకీభవించలేదు ఈ సందర్భంగా కోర్టు తీర్పునూ పిటిషనర్ల వాదానికి నిజమైన ఆధారాలున్నాయనే విశ్వసించవలసి వస్తున్నదని తెలియజేసింది. జైళ్లలో అనేకమంది నక్సలైట్ ఖైదీలు ఇంపుగు అనుభవిస్తున్నారని పరుగుల్యమైన జీవన పరిస్థితులను మెరుగుపరచే విషయంపట్ల జైలు అధికారులు శ్రద్ధ వహించాలనికూడా కోర్టు తీర్పులో పేర్కొన్నది

వామపక్షాలకు ఉన్న క్యారంటీలకు కాస పొడర్‌కూడా లభించడం లేదనీ, అనటే పక్షాన రేడియా ఇచ్చారనీ, పగిలిపోయిన మద్దెలం, పలకని హార్మోనియం అన్నారనీ దోమల ఉపద్రవం నిరంతరం రేపే మూలపుడే తమకు వినిపించే సంగీతమనీ పిటిషనర్లు దీనిని అరోపణలో సత్యం లేకపోలేదని కోర్టు పేర్కొన్నది.

శిక్షపడిన వారనీ నిర్దారణలో ఉన్న ఖైదీలనూ పెకికానవానితిలో నిర్బంధించి శిక్షకు గురి చేయడాన్నిగూర్చి జడ్జీ పన్నా నినూ రాజ్యాంగ చట్టంలోని ఆర్టికిల్ 8 నూ తాలా అంతర్యానికి భిన్నమైన పాత కాలపు క్రూర నిర్బంధాలను నిరసించడం అవసరమని జడ్జీ పేర్కొన్నారు.

పాకాలసరస్సుఆయకట్టు దారులు నీరుపొదుపుగా వాడాలని సూచన

నర్సంపేట, సెప్టెంబర్ 9

పాకాల సరస్సులో నీటి మట్టం తక్కువగా ఉన్నందువల్ల, ఆయకట్టుదారులు నీటిని పొదుపుగా వాడుకోవాలనిఆయకట్టు పాంతం రైతు శ్రీ ఎన్, నర్సయ్య సూచించారు.

ఈ సరస్సు నిండుగా ఉన్నప్పుడు నీటి మట్టం 81 అడుగులు ఉంటుంది. అయితే ఇప్పటున్న నీటి మట్టం వర్షాలుగుప్పర అడుగులు మాత్రమే.

ఆయకట్టు పరిసారు విస్తీర్ణం 18 వేల 400 ఎకరాలు నీటి మట్టం తక్కువగా ఉన్నప్పటికీ ఈపారి ఈమేరకు విస్తీర్ణాన్ని పాగు చేశారు

నేల స్వభావాన్నిబట్టి ఆయకట్టుదారులు ఒకటిలేక రెండుపారాలు నీటిపారుదలను పూర్తిగా నిలిపివేయాలనీ, దీనివల్ల పంట పక్షాలలో నిలకడగా ఎర్పడక, పంటను దక్కించుకోవడానికి వీలుంటుందని శ్రీ సర్వయ్య తెలిపారు.

కరీంనగరంలో ఉర్దూకవి సమ్మేళనం

కరీంనగర్ సెప్టెంబర్ 9

కరీంనగరంలో ఇటీవల ఉర్దూకవి సమ్మేళనం జరిగినది జిల్లా స్థాయి సాహితీ సదస్సు సందర్భంగా దీన్ని ఏర్పాటు చేశారు

అంజుమన్ తరక్కీ ఉర్దూ జిల్లా శాఖ కార్యదర్శుడు శ్రీముకుందలాల్ మీతా ఈసమ్మేళనానికి అధ్యక్షత వహించారు

స్థానిక సారస్వతజ్యోతి మిత్రమండలి వారిచ కార్యదర్శి శ్రీ బి. వెంకటరామారావు స్వాగతం చెప్పారు

శ్రీయుతులు సద్దుద్ జాఫర్, హుస్సేనీ జాఫర్, అజీమ్‌బాజ్, సాబిర్‌తవక్కలీషాహీన్ ఖాసిం అసర్, బిస్మిల్లాఖాన్, ఎమ్ ఎ గఫ్ఫార్ బర్క్, మొయినుమహ్మద్‌ఖాన్‌సుసు, బాసత్‌సల్వీ, రహీమొద్దీన్ న్యాత్, భాజా మొహియొద్దీన్, గౌహర్, అబ్దుల్‌వహీద్ జమీరు, హఫీజ్ అంజుం, జదీర్‌బాయర్ అంజనీ, ముంతాజ్‌ఖాద్దీన్‌సాబిర్ ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు.

తెలుసు :- ప్రజల దీనావస్థతో వాళ్లకు నిమిత్తంలేదు:- కూటికి లేక జనం ఆకలికి మాడుతుంటే వాళ్లు చలించరు :- పశ్చిమ బెంగాల్‌లో ఆకలి బక్కప్రాణాల్ని కబళిస్తుంటే చీకటి బజారులో కావలసినన్ని బియ్యం దొరుకుతున్నాయి :-

ఆంధ్రప్రదేశ్ గృహనవనతి నివేదికను అమ్మంతిల్లా జనాభా వివరాలకు సంబంధించిన పుస్తకాన్ని ముఖ్యమంత్రి శ్రీ జె వెంగళరావు ఆవిష్కరిస్తున్న దృశ్యం. ఆయన పక్కన జనాభా లెక్కల సేకరణాధికారి డైరెక్టర్ శ్రీ టి వేదాంతం ఉన్నారు.

యు. పి. లో విద్యార్థుల ఆందోళనకు ఆస్కారంలేదు

ప్రభుత్వానికి ప్రజల సహకారం ఉన్నదని ముఖ్యమంత్రి బహుగుణ ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 9

ఉత్తర ప్రదేశ్‌లో జరిపిన అసెంబ్లీనిన్నటి సమయంలో కిరసనాయిలు, ఎరువులు, బొగ్గు, డీసెల్‌ఆయిల్ విరివిగా సరఫరా చేసినట్లు ఎవరైనా రుజువు చేయగలిగితే తాను ముఖ్యమంత్రి పదవినుండి వెదొలగడానికి సిద్ధమేనని శ్రీ హెచ్ ఎన్ బహుగుణ నేడిక్కడ రాష్ట్రపత్రికా జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో తెలియజేశారు.

మామూలు మజూరులకంటె ఉత్తర ప్రదేశ్‌కు అదనంగా ఏమీ లభించలేదని, ఆంతేకాక నెలకు 66వేల టిన్నుల కిరోసిన్ మంజూరుకై అర్థానాడు లభించిన 28వేల టిన్నులకుమించి ఎప్పుడూ తమకు లభించలేదని అయన అన్నారు

దేశంలో దవ్యోల్బణానికి కారణమన్న భారలపై పత్రికా ప్రతినిధులడిగిన ప్రశ్నలకు ఆయన జవాబిస్తూ వివిధ వరాలవారు చేస్తున్న తప్పుడు ప్రచారమే ఇదని ఆయన అన్నారు.

భారతీయ లోక్‌దళ్‌ను గురించి ప్రస్తావిస్తూ చరణ్‌సింగ్ పూర్వం స్థాపించిన పార్టీలలోగానే ఈ పార్టీకూడ ఎంతో కాలం నిలవబోదని ఆయన అన్నారు.

ఉత్తర ప్రదేశ్‌లోకూడ బీహార్ ఉద్యమములాంటి ఉద్యమం నడపాలని విద్యార్థులు చేస్తున్న ప్రయత్నాలను గురించి ఒకరు ప్రశ్నించారు. శ్రీ బహుగుణ జవాబిస్తూ ఏవో వింతధోరణులుగల యువకులు హింసాచారం పాల్గొనాలనిఅనుకుంటే ఉండవచ్చు కాని అది సాధ్యంకాదనీ శ్రీ జయ ప్రకాశ్ నారాయణ్ సేతం ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీ రద్దును కోరలేదని ఆయన అన్నారు.

ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వంలో సహకరిస్తూనే ఉన్నారు గత 10 నెలలో కార్మికులెవ్వరూ ఒక్కరోజు సమ్మెకూడా చేయకపోవడమే ఇందుకు నిదర్శనం అని ఆయన అన్నారు.

దవ్యోల్బణంవల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కుంటుపడింది. ప్రభుత్వసిబ్బందికి సాలీనా 802 కోట్లు జీతంకై వెచ్చిస్తుండగా ఉరువు తత్యం పెంపుదలకు మరో 60 కోటు అదనంగా వెచ్చించవలసి వస్తున్నదనీ, దీని వల్ల రాష్ట్రానికి 78 కోట్లు లోటు ఏర్పడుతున్నదనీ అన్నారు.

దుకాణసిబ్బంది సమాఖ్య మహాసభ వాయిదా

హైదరాబాద్, సెప్టెంబర్ 9

ఈనెల 16వ తేదీన జరుగవలసి వున్న ఆంధ్ర ప్రదేశ్ దుకాణ సిబ్బంది సమాఖ్య మహాసభను వచ్చేనెల 27వ తేదికి వాయిదా వేశారు

సమాఖ్య అధ్యక్షుడు శ్రీ పి వాసుదేవ్ ఒక ప్రకటనలో పేర్కొనయాన్ని తెలియజేస్తూ కేంద్ర కార్మికశాఖ మంత్రి శ్రీ కె. వి. రమణాదారెడ్డిగారు అనుకూలంగాతేదిని మార్చు చేసినట్టు పేర్కొన్నారు.

యువకులకు ఉద్యోగావకాశాలుగల ఫ్యాక్టరీల స్థాపన: టి. ఎ. పాయ్ సూచన

కర్నూలు, సెప్టెంబర్ 9 (ప్రతి టి.ఐ)

లోహాలన్నిటికీ ప్రభుత్వరంగ పరిశ్రమలనే నిందించి ప్రయోజనం లేదని, ప్రైవేటు రంగ పరిశ్రమలనుకూడా నిందించవలసి ఉన్నదని భారీ పరిశ్రమల మంత్రి శ్రీ టి. ఎ. పాయ్ నేడిక్కడ అన్నారు

రాయలసీమ పారిశ్రామికాభివృద్ధి కార్యక్రమానికి పారిశ్రామికోత్సవంలేనా మనలో వస్తున్న ఇబ్బంది ఏమిటంటే ఎవరిని నమ్మాలో తెలియడంలేదని శ్రీ పాయ్ అన్నారు సంఘంలో మహర్జానీలు ఎక్కువైపోయారని, పారిశ్రామిక వేత్తకు లైసెన్సు ఇవ్వడం ఒక మహర్జానీగా ప్రభుత్వం భావిస్తున్నదని. అలాగే సరుకు ఉత్పత్తి చేయడమే మహర్జానీగా పారిశ్రామికవేత్తలు భావిస్తున్నారని ఆయన విమర్శించారు. ఎవరి విధి వారు నిర్వర్తించడం మహర్జానీ కాదని గుర్తించాలని ఆయన అన్నారు ఇతి ఇలోదవా పద్ధతిలోనే మార్పురావాలనికూడా ఆయన అన్నారు

రాయలసీమ పశులు కిసీసం ఇప్పటికైనా వెలుగులోకి వచ్చినందుకు సంతోషమని ఆయన అన్నారు. వెనుకబడిన తనం దారిద్రం అనేవి మానసిక పక్షపాతిలోనే ఉన్నాయన్నారు రాయలసీమలో అనేక సంపదలు అపారంగాఉన్నదని, ఈ ప్రాంతం పశులు ఈ సంపదను సద్వినియోగం కిసుకోవాలని, తమ వెనుకబడిన తనానికి ఎవరిని నిందించి ప్రయోజనంలేదని శ్రీ పాయ్ అన్నారు ఒక పరిశ్రమ ఏర్పాటు చేసే వెనుకబడిన తనం పోతుందని అనుకోవడం తప్పని ఆయన హెచ్చరించారు

వెనుకబడిన ప్రాంతాలలో ఎక్కువ మందికి ఉపాధి కల్పించాలంటగం పరిశ్రమలనేస్థాపించాలని ఆయన సూచించారు.

పశ్చిమ, తమరు గింజల ప్రాతిపదికగల పరిశ్రమలకు రాయలసీమలో విశేషావకాశాలు ఉన్నాయనికూడా మంత్రిచెప్పారు

సభకు అధ్యక్షత వహించిన ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు మాట్లాడుతూ కరవుజిల్లాలో జెరెట్ పెద మొత్తంలో లభిస్తుందని దీని ప్రత్యేకతకై కేంద్రం సహకరించాలని విజ్ఞప్తిచేశారు

జిల్లాలవారీగా పారిశ్రామికీకరణకు రాష్ట్రప్రభుత్వం అమలుచేస్తున్న కార్యక్రమాలనుగూర్చి వివరిస్తూ, శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులను సత్వరం పూర్తిచేయడానికై ప్రజాకాంక్ష నిధులు సమకూర్చాలని శ్రీ వెంగళరావు కోరారు ఆహారధాన్యాల దిగుమతులకై నోకారాబాద్ వారిల మేరకు తెలిపిస్తున్నదాంట్లో సగం సొమ్ము ఇస్తే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అదనంగా పదిలక్షల టన్నుల ఆహారధాన్యాలు ఉత్పత్తిచేయగలదని ముఖ్యమంత్రి అన్నారు దర్శిలో విద్యుదుత్పాదనకు విశేషావకాశాలు ఉన్నందువల్ల రాష్ట్రంలో పారిశ్రామికీకరణకావకాశాలు ఉన్నాయన్నారు.

రాయలసీమ అభివృద్ధిబోర్డు అధ్యక్షులు శ్రీ నిరసప్ప అతిథులకు స్వాగతంచెబుతూ 17 కోట్ల పెట్టుబడితో 94 పరిశ్రమలు అవుతున్నవని ప్రభుత్వం మంజూరు చేసినదని తెలిపారు

పరిశ్రమశాఖ డైరెక్టర్ శ్రీ కృష్ణన్, స్థానిక పారిశ్రామిక వేత్త శ్రీ సోమప్ప, పారిశ్రామిక సభ్యులు శ్రీ వెంకటసుబ్బయ్య పరిశ్రమల అభివృద్ధికగల అవకాశాలను వివరించారు పి సి సి అధ్యక్షులు శ్రీ వెంకట నారాయణ సావనీర్‌ను ఆవిష్కరించారు.

ఉర్దూబోధనా తరగతులు

ప్రభుత్వ నిర్ణయంపై మంత్రి అన్సారి వివరణ

నిజామాబాద్ సెప్టెంబర్ 9 (ప్రతి)

ఉర్దూ మాతృభాషగాగల పరి ముంద విద్యార్థులన్న పత్రికలో ఉర్దూ మీడియం తరగతులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని రాష్ట్ర సమాచార మంత్రి ఇబ్రాహిం అలి అన్సారి నిన్న తెలిపారు

పత్రికలను పటిష్టం చేయడానికి పత్రికలపన్ని సవరించవలసివచ్చిందని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరినదని ఆయన అన్నారు. బాపట్లలో గుంటూరు ప్రకాశం జిల్లాల ముస్లిం సోషలిస్టుపోరమ్ పాంతీయ సభలో శ్రీ అన్సారి పసంగిస్తూ పైవిధముగా తెలిపారు

ఈసభలో ప్రసంగించిన ఎన్. జి. రంగా అసెంబ్లీప్రభుత్వాలైన అధికారులు పధాని సోవలిసు నిధానాలను నమ్ము లేయకుండా పజలు జాగరూకులవాలని కోరారు. కాసేపు సభ్యుడు ఎం నాసర్‌బేగ్ అధ్యక్షత వహించిన ఈసభ మస్లింలు ఎదుర్కొనే వివిధ సమస్యలపై తీర్మానాలుచేసింది. ఈపోరమ్ రాష్ట్రస్థాయి సమావేశాన్ని త్వరలో జరుపడానికికూడా నిర్ణయాన్ని తీసుకున్నది.

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో లక్షరూపాయలు విలువగల బైర్ల జప్తు

ఇద్దరు వర్తకుల అరెస్టు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 9

లక్షరూపాయలు విలువచేసే నెలాన్ చక్కెర దొంగను కేంద్ర నేరపరిశోధక శాఖవారు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లోని పార్సిల్ కార్యాలయం నుండి ఇటీవల పశపరచుకున్నారు

దొర ధీరు వీరిని ఇతర రాష్ట్రాలకు అక్రమ రవాణా చేస్తున్నట్టు అధికారవర్గాలవారు చెప్పారు ఈ సందర్భంగా 1974వ సంవత్సరపు దర టూబులు దళ్ళరి క్రింద ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసారు

వీరిని హైదరాబాదు, న్యూఢిల్లీ సమీపాన గల ఒక రైల్వే స్టేషన్‌కు పంపడానికై నిందితులు ఏర్పాటుచేశారు. ఈవిషయంలో కొంతమంది రైల్వేఉద్యోగి వీరిలో కుమ్మక్కయినట్టు అనుమానిస్తున్నారు

కొంత చక్కెర ఒరిసా రాష్ట్రం నుండి ఇతర ప్రాంతాలకు దొంగరవాణా చేస్తున్నట్టు పోలీసులకు సమాచారం అందినదని సి బి ఐ అధికారులు చర్యలు గైకొంటున్నారు.

కేంద్ర నేరపరిశోధకశాఖ పోలీస్ సూపరింటెండెంట్లు శ్రీయుతులు ఎస్ వీరరాఘవులు రెడ్డి సూపర్‌రావు పర్యవేక్షణలో ఇన్స్పెక్టర్లు శ్రీయుతులు ఎస్. జి. కె. రెడ్డి, హిమాయత్ అలిఖాన్ పార్సిల్ కార్యాలయంపై దాడిజరిపి బైర్ల స్వాధీనం చేసుకున్నారు.

11నుండి స్కందగిరిలో పరుణ జపం

సికింద్రాబాద్, సెప్టెంబర్ 9

త్వరలో మంచివర్షాలు పడేటుగా వరుణ దేవుని ప్రార్థించడానికై ఈనెల 11 నుండి 16 వరకు సికింద్రాబాద్‌లోని కామాకోటి నగర్ స్కందగిరిలోని సుబ్రహ్మణ్యస్వామి దేవాలయంవద్ద ఉదయం 8 నుండి 12 గంటలవరకు వరుణజపం నందికేశ్వర జలవరం పారంభాలు జరుగుతాయి

భక్తులందరూ ఈ ఉత్సవంలో పాల్గొనవచ్చు.

బందిపోటు కేసులో నిందితులందరి విడుదల

(ఆంధ్రభూమి ప్రతినిధి)

నిజామాబాద్, సెప్టెంబర్ 9

శ్రీకాకుళంజిల్లాలోని గజపతినగరం నక్సలైట్ దోపిడి కేసులో 46 మంది నిందితులను అదనపుజిల్లా సెషన్స్ జడ్జి శ్రీ వీరదరాపు నిన్న విడుదల చేశారు నిందితులలో కొందరు స్త్రీలుకూడా ఉన్నారు.

మందంగివీరభద్రం, రతిరత్నం తుపాకులు పట్టుకుని పాలవలస వెంకట రమణనాయుడు, సింహాచలం నాయుడు ఇళ్ళ మీద డిసెంబర్ 20వ తేదీన దాడిచేసి ఇంట్లోని స్త్రీలు పెట్టుకున్న ఆభరణాలను లాక్కొనిపోయారని ప్రాసిక్యూషన్ ఆరోపణ.

ప్రతిపక్షాల తీర్మానం త్రోసివేత

(1వ పేజీ తరువాయి)

నేడు లోక్‌సభలో లైసెన్సుల వ్యవహారంపై జరిగిన చర్చలో శ్రీ అటల్‌బిహారీవాజ్‌పేయి (జ. సం) సభలో సభ్యులు తేసిన పకటనల సత్యాసత్యాలను దర్యాప్తు ఆన్య సంస్థలే జరిపించాలని అన్నారు.

బ్రిటిష్ బిల్ ఆఫ్ రైట్స్ 9వ నియమంక్రింద పై విషయం స్పష్టీకరించబడి వున్నదని ఆయన చెప్పారు.

ఈ వ్యవహారానికి మూల కారకులు కేంద్రమంత్రి శ్రీ లలిత్ నారాయణ్‌మిశ్రా కావున సి. బి. ఐ ద్వారా ఈ వ్యవహారం దర్యాప్తు జేయించరాదని శ్రీ వాజ్‌పేయి అన్నారు

మంత్రులపై వచ్చిన ఆరోపణలను దర్యాప్తు జరపడానికితమకుఅధికారంలేదని ఒక సి. బి. ఐ ఉన్నతాధికారి అభిప్రాయాన్ని వ్యక్తంచేశారని శ్రీవాజ్‌పేయి అన్నారు

సిఫారసు పత్రంపై సంతకాలు చేసిన 21 మంది సభ్యులలోనూ ఒకరైన శ్రీతుల్ మోహన్‌సింగ్ తమ తప్పిదాన్ని ఒప్పుకొన్నారని అయితే ఆయనకు ఒక మంత్రి అందజేసిన ఉంచబడ్డ ప్రధాని శ్రీమతి గాంధీ శ్రీ సింగ్‌పై దర్యాప్తు తీసుకోలేదని, శ్రీ లలిత్‌నారాయణ్ మిశ్రా తండ్రి మృతి చిహ్నంగా శ్రీ మోహన్‌సింగ్ ఒక పాత్రకాలను కట్టిపారని శ్రీవాజ్‌పేయిఅన్నారు.

శ్రీ మిశ్రా లేని ఈ సమావేశం వివాదాస్పదమని అన్నారు

"నేను, నా కొమాడుడు, ఐన్స్టీన్ ఎల్. ఎన్ మిశ్రా మేనల్

నెల రోజులలో సైప్రస్‌కు మకారియోస్ తిరిగి రాక

జెనీవా, సెప్టెంబర్ 9 (ఎ ఎఫ్ పి)

సైప్రస్‌కు త్వరలో తిరిగి వెళ్లగలనని ఆర్చ్ బిషప్ మకారియోస్ అన్నారు. సైప్రస్ తాత్కాలిక కార్యనిర్వాహకుడు క్లెరిడేకు తన మద్దతును ఆందజేసినట్లు కూడా మకారియోస్ దుసరవారు. వెల రోజులలో తాను స్వదేశానికి తిరిగి వెళ్లగలనని ఆయన అన్నారు.

జ్యోతిషం, మంత్రశాస్త్రం

ద్వారా రోగములు సరిచేయబడును. మీ భవిష్యత్తు త్యోతిషం ద్వారా సరిగా చెప్పబడును. త్యాదు ఇక కష్టాలు తొలగిపోవుటకు, పేమ వివాహములకు మిత్రత్వానికి ఉద్యోగ వ్యవహారాలకు పిల్లలు మొదలగు వారికి సరైన సలహా పొందండి స్త్రీలకు పత్యేక వసతులు — వేళలు ఉ 8.00 నుండి 12.00సా 4.00 నుండి 8.00 గంటవరకు సం.పదించండి

అర్. శక్తివాలా

నూనస్త్ర రెల్వేస్టేషన్‌వద్ద హైదరాబాద్ ఫోన్ 53497)

(Khan & Sons)

ఇండియా రాయబారి యురేనియం సరఫరా ఆపలేదని అమెరికా స్పష్టీకరణ

న్యూయార్క్, సెప్టెంబర్ 9 (పి టి ఐ)

భారత అణుశక్తి విధానంపై వివరణలు లభించే వరకు యురేనియం ఇంధనాన్ని భారత్‌కు సరఫరా చేయడాన్ని నిలిపివేయాలని అమెరికా విశ్వయించిందని పత్రికలలో వెలువడిన వార్త సత్యంకాదని అమెరికా అణుశక్తి కమిషన్ అధ్యక్షుడు డాక్టర్ డిక్సీ లీ, విదేశీవ్యవహారాలకు అధికారులు నిన్న వాషింగ్టన్‌లో పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

తారాపూర్‌లోని అణుశక్తి రియాక్టర్‌కు యురేనియం ఇంధనాన్ని సరఫరా చేయడానికి భారత-అమెరికా మధ్య పరస్పర స్థాయిలో సహకార ఒప్పందం ఉన్నదనీ, ఆ ఒప్పందం క్రింద తారాపూర్ అణుశక్తి రియాక్టర్‌కు అమెరికా నుండి లభించే ఇంధనాన్ని విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేసే అణురియాక్టర్‌కు మినహా మరేపనికి వినియోగించబోమని భారత్ ఇదివరలో హామీ ఇచ్చిందని అమెరికా అణుశక్తి కమిషన్ అధ్యక్షుడు చెప్పారు.

అమెరికా విదేశాంగశాఖ పత్రికా వ్యవహారాల అధికార ప్రతినిధి శ్రీమతి సిండియా రేలాండ్ పసావిసూ అందులో పూర్తిగా నిజంలేదనీ, జూన్, అక్టోబరు, తాలూకు యురేనియం సరఫరాల విషయమై ఇంతవరకూ దౌత్యస్థాయిలో చర్చలు జరుగుతున్నాయనీ, ఉభయదేశాలమధ్య ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నాయనీ, ఉభయదేశాలకు సంతృప్తికరమైన పథకమేదైనా తయారు అవుతుందని అమెరికా ప్రభుత్వం విశ్వసిస్తున్నదని అన్నారు.

అమెరికా నుండి సరఫరా యురేనియంను తారాపూర్ అణుశక్తి రియాక్టర్‌కు మినహా ఇతరవిషయాలకు వాడుకొనబోమని భారత్ నుండి అర్థితమైన హామీలు ఇంకా లభించలేదని న్యూయార్క్ టైమ్స్ పత్రికా పేర్కొంది.

గత మే 18న భారత అణుశక్తి పరీక్ష అనంతరం అమెరికానుండి యురేనియం ఇంధనం సరఫరాను అప్పట్లో నిలిపివేశామనీ, జూన్‌లో భారత్‌కు యురేనియంతో పంపవలసిన నౌకను ఇటీవలనే పంపడం జరిగిందనీ మరల అక్టోబరులో భారతకు యూరానియం పంపవలసి యున్నదనీ, ఈ సరఫరాను నిలిపివేసే ప్రసక్తిలేదని ఆమె అన్నారు.

ఉభయదేశాలమధ్య 1963లో జరిగిన ఒప్పందానికి భిన్నంగా యురేనియం సరఫరాను నిలిపివేసామని అమెరికా భారతదేశానికి వివరించి తమకు తరియాని భారత దౌత్యకార్యాలయం అధికారులు అన్నారు.

భారత అణుశక్తి విధానంపైగల సందేహాలను తొలగిస్తూ భారత ప్రభుత్వం వివరణలను పంపేవరకూ ఇండియాకు యురేనియం ఇంధనాన్ని పంపడాన్ని నిలిపివేయాలని అమెరికా ప్రభుత్వం నిశ్చయించినట్లు న్యూయార్క్ టైమ్స్ పత్రిక మొదటి పేజీలో వార్త ప్రకటించింది.

ఈవార్తను గురించి శ్రీమతి సిండియా రేలాండ్ పసావిసూ అందులో పూర్తిగా నిజంలేదనీ, జూన్, అక్టోబరు, తాలూకు యురేనియం సరఫరాల విషయమై ఇంతవరకూ దౌత్యస్థాయిలో చర్చలు జరుగుతున్నాయనీ, ఉభయదేశాలకు సంతృప్తికరమైన పథకమేదైనా తయారు అవుతుందని అమెరికా ప్రభుత్వం విశ్వసిస్తున్నదని అన్నారు.

అమెరికా నుండి సరఫరా యురేనియంను తారాపూర్ అణుశక్తి రియాక్టర్‌కు మినహా ఇతరవిషయాలకు వాడుకొనబోమని భారత్ నుండి అర్థితమైన హామీలు ఇంకా లభించలేదని న్యూయార్క్ టైమ్స్ పత్రికరాసింది.

ప్రాణాలుతీయని ప్లాస్టిక్ తూటాలు వాడాలని జయప్రకాశ్ సూచన

పాట్నా, సెప్టెంబర్ 9 (పి టి ఐ)

దొర్జన్య చర్యలు సాగించే జన సమూహాలను చెదరగొట్టడానికి గుంపులను అదుపులో పెట్టడానికి ఉపయోగించే తుపాకులకు పాసిక్ తూటాలను ఉపయోగించాలని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నిన్న సూచించారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఇక్కడ బిహార్ రాష్ట్రమంత్రి సహకారంగ సభలో పసంగిస్తూ, జనసమూహాలను చెదరగొట్టడానికి సైనిక రైఫిళ్లను పాణహాని కలిగించే తూటాలను ఉపయోగించడం సాధారణ చర్యగా అనీ, పదర్శకులను నిలువరా చంపివేయడమే పభుత్వ అభిమతమైతే దానిని ఉపయోగించాలని అన్నారు.

జనసమూహం ఒకవేళ రాళ్ళు రువ్వి, కొట్టిమంద పోలీసులను గాయపరచినప్పటికీ దానిని కాల్చివంపడం ఎంత మాత్రమూ సమర్థనీయం కాదు ఇట్టి పాశవిక పద్ధతి ద్వారా ఆందోళనలను అణచివేయడమనే విధానానికి స్వస్తి చెప్పాలని పభుత్వం తీవ్రతరం చేయడానికి గుంపులను అదుపులో పెట్టడానికి ఉపయోగించే తుపాకులకు, ప్లాస్టిక్ తూటాలను వాడాలని చేయడం క్షంతవ్యమని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ చెప్పారు.

